జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 20-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 315 పేజీలు: 4 వెల : రూ.7

# పర్యాటక హబ్‌గా.. బారువా బీచ్

* మినీ గోవాగా తీర్చిదిద్దుతాం
* పర్యాటకాభివృద్ధితో యువతకి ఉపాధి
* కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
* ఉత్సాహంగా బీచ్ వాలీబాల్, కబడ్డీ పోటీలు
* సముద్రంలోకి తాబేలు పిల్లలు విడిచిపెట్టిన మంత్రి

**సోంపేట, ఏప్రిల్ 19 (వార్త):** బారువా బీచ్‌ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, మినీ గోవాగా తీర్చిదిద్దుతామని కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం బారువాలో ఘనంగా బీచ్ ఫెస్టివల్ నిర్వహించారు. బీచ్ ఉత్సవాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో తీరప్రాంత పరిశుభ్రత, వ్యర్థాల వేరు చేయడం, ఈ-వ్యర్థాల నిర్వహణ, ప్రకృతి పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనల్లో వర్మి కంపోస్టు, వ్యర్థాలను విద్యుత్‌గా మారుస్తున్న ప్రాజెక్టులు, ఆలివ్ రిడ్లీ తాబేళ్లపై పోస్టర్లు, చిత్రలేఖన పోటీలు ఆకట్టుకున్నాయి. విజేతలుగా సింహాద్రి హాసిని (జెడ్పీహెచ్ఎస్ బురగం), రెంటికోట విద్యార్థులు ఎంపికయ్యారు. పర్యావరణంపై అవగాహన పెంచేందుకు విద్యార్థులకు 'జీవవైవిధ్యం' అంశంపై డాక్యుమెంటరీ ప్రదర్శనలు, పర్యటనలు కూడా చేపట్టారు. ఓలీవ్ రిడ్లీ తాబేళ్ల పిల్లలను కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్, కలెక్టర్ పుండ్కర్, అధికారులు సముద్రంలోకి విడిచిపెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ మాట్లాడుతూ బారువా బీచ్‌కు ఉన్న స్వచ్ఛమైన పరిసరాలు, మహేంద్ర తనయ కలిసే ప్రదేశం (బ్యాక్ వాటర్), లైట్ హౌస్, సముద్రంలో మునిగిన ఓడ, చదునుగా విశాలంగా ఉన్న తీరం వంటి



సహజ వనరులతో దీనిని మినీ గోవా తరహాలో అభివృద్ధి చేయవచ్చన్నారు. సముద్రపు లోతు, తీరప్రాంతం సరళత పర్యాటక క్రీడలకు అనువుగా ఉన్నాయని తెలిపారు. స్కూబా డైవింగ్, పారా మోటార్ ఫ్లయింగ్, వాటర్ స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలకు ఇది గొప్ప కేంద్రంగా మారుతుందన్నారు. తీరప్రాంత సౌందర్యం, మౌలిక సదుపాయాలపై నిపుణుల పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు. మత్స్యకారులకు తాబేళ్ల పరిరక్షణపై శిక్షణ ఇచ్చి, ప్రకృతి సమతుల్యత కాపాడే విధంగా వారిని భాగస్వాముల్ని చేస్తున్నామన్నారు. ప్రజలు కోరినట్లుగా సముద్రతీర ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. పర్యాటకాభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. స్కూబా డైవింగ్, లైఫ్ గార్డ్, గైడ్‌లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పర్యాటక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ సమపాళ్లలో సాగాల్సిన అవసరం ఉందన్నారు. బీచ్ ఉత్సవం ద్వారా ఈ అంశాలపై ప్రజల్లో చైతన్యం పెరుగుతోందని తెలిపారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ మాట్లాడుతూ బీచ్ ఫెస్టివల్ వల్ల ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ 50 శాతం ఆలివ్ రిడ్లే పిల్లలే తిరిగి సముద్రంలోకి ప్రవేశిస్తాయని, అందుకే జిల్లాలో 16 కేంద్రాల ద్వారా వాటి సంరక్షణకు అటవీ శాఖ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రెండు లక్షల తాబేళ్ల పిల్లల సంరక్షణ లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. బారువా బీచ్ ప్రత్యేకతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటేందుకు ప్రత్యేక వెబ్‌సైట్, ప్రచార కార్యక్రమాలు ప్రారంభించినట్టు కలెక్టర్ తెలిపారు. బారువా పేరును బ్రాండ్‌గా మార్చే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. తాబేళ్ల పరిరక్షణలో జిల్లా దేశంలోనే విశిష్ట గుర్తింపు సాధించిందని అటవీశాఖ అధికారులు చెప్పారు. తాబేళ్ల పునరుత్పత్తి కేంద్రంగా శ్రీకాకుళం నిలుస్తుందని వెల్లడించారు. ఈ ప్రక్రియలో మత్స్యకారులకు శిక్షణతో పాటు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ అధికారి కృష్ణమూర్తి, వెంకటేష్, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పర్యాటకులు తదితరులు పాల్గొన్నారు. కాగా, విహంగ్ అడ్వెంచర్స్ సంస్థ వారి పారామోటార్ ఫ్లయింగ్, స్కూబా డ్రైవింగ్ క్రీడలను గాలుల వేగము అధికంగా ఉండడం, సముద్రపు అలల తాకిడి ఎక్కువగా ఉన్న కారణంగా శనివారం నిర్వహించలేదు. ఆదివారం ఈ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

# లాడ్జీల తనిఖీ

* రంగంలోకి దిగిన ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
* నగరంలో ఏకకాలంలో దాడులు
* హడలిపోయిన లాడ్జీల నిర్వాహకులు

**శ్రీకాకుళం క్రైం, ఏప్రిల్ 19 (వార్త):** శనివారం రాత్రి.. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సిబ్బందితో కలిసి శ్రీకాకుళం నగరంలోని పలు లాడ్జీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. లాడ్జిలలో రికార్డు నిర్వహణ, కొత్త వ్యక్తుల వివరాలు, అను మానితుల సమాచారం గురించి ఆరా తీశారు. లాడ్జిలలో బస చేసి వ్యక్తుల పూర్తి వివరాలు, వ్యక్తిగత గుర్తింపు కార్డులు పరిశీలించారు. సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణపై ఆరా తీశారు. శ్రీకాకుళం నగరంతో పాటు జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో సోదాలు నిర్వహించడంలో లాడ్జీల నిర్వాహకులు ఒక్కసారిగా హడలిపోయారు.



# వివాహిత మర్డర్



**శ్రీకాకుళం/రణస్థలం, ఏప్రిల్ 19 (వార్త):** రణస్థలం మండలం పైడిభీమవరం పంచాయతీ లొడగలపేట గ్రామానికి చెందిన వివాహిత ఆవాల భవానీ (25) హత్య శనివారం సాయంత్రం కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామ సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న హొటల్‌లో పని చేస్తున్న భవానీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పని పూర్తి చేసుకుని ఇంటికి వచ్చి, సాయంత్రం అక్కడ నుంచి పైడిభీమవరం జంక్షన్‌కు వెళ్లింది. సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహం వెనక ఉన్న చెరువు గట్టు పేరంటాలు గుడి వద్దకు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తి బ్లేడుతో పీక కోసేయడంతో అక్కడికక్కడే మృతిచెందింది. భర్త లారీ డ్రైవర్. సంఘటనా స్థలాన్ని డీఎస్పీ వివేకానంద, సీఐ అవతారం, ఎస్సై చిరంజీవి పరిశీలించారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## యేసు పునరుద్దాన రన్ ఫర్ జీసస్

**సరుబుజ్జిలి, ఏప్రిల్ 19(వార్త):** సరుబుజ్జిలిలో పెంతుకోస్తు చర్చ్ రెవ శామ్యూల్ జాన్ అధ్యక్షతన పునరుద్దాన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి కూడలి ఉదయం 6 గంటల నుంచి నిర్వహించిన ఈ ర్యాలీలో సామ్యూల్ అరుణ్ కుమార్ యేసు పునరుద్దాన శక్తి కలిగిన సువార్తను ప్రకటించారు. పాటలతో, స్లొగన్స్ వినిపించారు, పాస్టర్ సంసోన్, పాస్టర్ అహరోన్ రాజు, అదపాక రామారావు, అడ్వకేట్ అదపాక సొలోమోను , అడ్వకేట్ సంసోను , ప్రసాదు, ఆశిష్, ఆకాష్ , లుదియమ్మ ,గువ్వాడ ధర్మరాజు ,హెప్సిబా , ఎస్తేరు , కేసారం కామేశ్వ రరావు, పెద్ద ఎత్తున విశ్వాసులు క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్

**-ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస, ఏప్రిల్ 19(వార్త):** స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే, పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ పిలుపునిచ్చారు. పురపాలక సంఘంలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పై పట్టణ వాసులకు అవగాహన కల్పించారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు ప్రయత్నాన్ని చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులను విడుదల చేసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకారాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో చెత్తకు పన్ను వేసే జీవోను కూటమి




ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పై పన్నును తొలగిస్తూ జీవోను విడుదల చేసినట్లు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రతి ఒక్కరూ భావించి పరిసరాల పరిశుభ్రత నాంది పలకాలన్నారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం వలన పారిశుద్ధ్యం మెరుగు పరచడం వలన పరిసరాల పరిశుభ్రత జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, ఆర్ఐ గోవిందరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, రెడ్డి గౌరీ, సిమ్మ మాధవి, ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత సంపతరావు మురళిరావు జీడి ప్రసాద్, కూన ఆంజనేయులు, బోర గోవిందరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పొలాల్లో దౌర్జన్యంగా విద్యుత్ స్తంభాలు





**సంతబొమ్మాళి, ఏప్రిల్ 19(వార్త):** లక్కివలసకు చెందిన శంకరమహేష్ అనే వ్యాపారి టెక్కలి మండలం నాయుడుపేటలో ఇటీవల రొయ్యల చెరువులను కొనుగోలు చేశారు. ఈ రొయ్యల చెరువులకు విద్యుత్ కనెక్షన్ కోసం వ్యవసాయ పొలాల్లో విద్యుత్ స్తంభాలను కొంతవరకు దౌర్జన్యంగా వేశారు. ఈ విషయం తెలియడంతో నౌపడ, సీతానగరం చెందిన పలువురు రైతులు సదరు వ్యాపారిని అడిగారు. కనీసం చెప్పకుండా మా వ్యవసాయ పొలాల్లో ఏ విధంగా విద్యుత్ స్తంభాలు వేశారని రైతులు విశ్వ గురు శర్మ, వాడరేవు గణపతి, కూర్మనాయకులు, బి.అప్పారావు, చిన్నబాబు తదితరులు సదరు వ్యాపారిని నిలదీశారు. మీ పంట పొలాల్లో వేసిన విద్యుత్ స్తంభాలు తీసివేసి ప్రభుత్వ భూమి మీదుగా విద్యుత్ స్తంభాలు వేయిస్తానని రైతులకు సదర వ్యాపారి నమ్మబలికారు. ఆ వ్యాపారి మాటలు నమ్మి రైతులు వెనుతిరిగారు. రైతుల పంట పొలాల్లో వేసిన విద్యుత్ స్తంభాలను తీయకపోగా రాత్రివేళ విద్యుత్ శాఖ సిబ్బందితో పని చేయించి హై టెన్షన్ విద్యుత్ వైర్లతో కనెక్షన్ ను రొయ్యల చెరువుకు ఇచ్చారు. అక్కడికి రెండు రోజులు అయిన తర్వాత వెళ్లి చూడగా విద్యుత్ స్తంభాలకు విద్యుత్ కనెక్షన్ కూడా ఇవ్వడంతో రైతులు షాక్ అయ్యారు. ఇదేంటని సదరు వ్యాపారి శంకరమహేష్ ను రైతులు ప్రశ్నించగా మీకు ఇష్టం వచ్చినట్లు చేసుకోండి, మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ నాకు ఏమీ కాదు అంటూ సదరు వ్యాపారి బెదిరిస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పంట పొలాల్లో విద్యుత్ స్తంభా వేసి హై టెన్షన్ వైర్లు వల్ల ఉప్పు గాలులకు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని రైతులు నిలదీసిన సదర వ్యాపారి దురుసుగా ప్రవర్తించడంతో రైతులు ఉసురుమంటూ వెనుతిరిగారు. దీంతో శనివారం ఆందోళన చేపట్టి రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా కలెక్టర్ కు ,విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. దీనిపై న్యాయం జరగకపోతే కోర్టులో పోరాడుతామని రైతులు అంటున్నారు.

# ఐక్యతతోనే విజయం సాధ్యం

**-ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు**

**మందస, ఏప్రిల్ 19(వార్త):** గ్రామీణ ప్రాంతంలో మహిళలు ఐక్యమత్యంతోనే విజయం సాధించగలరని ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మందస పంచాయతీలో స్వయం శక్తి సంఘాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఒక్కొక్కరిగా సాధించలేని చాలా విషయాలు అంతా ఒక్కటై స్వయం శక్తి సంఘాలలో సాధించగలిగారన్నారు. నిరక్షరాస్యులైన మహిళలు ఉల్లాస్ పథకం ద్వారా కొంతమేరకు అక్షరాస్యులు కాగలరు అని వివరించారు. మహిళలు అంతా సంఘంలో జరుగుతున్న ఆర్థిక లావాదేవీలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పుస్తక నిర్వహణలో సంగ్రహ పట్టికలు వేసుకొని వ్యక్తిగత ఖాతాలో ఖచ్చితంగా లావాదేవీలు అన్ని నమోదు చేయించుకోవాలన్నారు. బ్యాంకులకు గాని ,ప్రభుత్వ కార్యాలయాలకు గాని ఒక్కరిగా వెళ్లలేక గతంలో ఇతరులపై ఆధారపడిన ఎంతోమంది మహిళలు నేడు ఏ బ్యాంకులో చూసినా, ఏ కార్యాలయంలో చూసినా, ఏ సమావేశంలో చూసినా మహిళలే ముందు వరసలో ఉంటున్నారని వివరించారు. ఈ విధంగా మహిళలు అంతా ఒక్కటై సమావేశాలు



జరిపించుకొని అవగాహన పొందిన తర్వాత కేవలం ఆర్థిక అంశాలతో పాటు సామాజిక ,సాంస్కృతిక, ఆరోగ్యపరమైన, కుటుంబపరమైన చాలా అంశాలలో మహిళలే కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ బాలకృష్ణతో పాటు వి.వో.ఏ.లు శారద, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ వాలీబాల్, కబడ్డీ పోటీల్లో బారువ జట్ల విజయం







**సోంపేట, ఏప్రిల్ 19(వార్త):** బారువలో జరుగుతున్న ఆలివ్ రిడ్లే బీచ్ ఫెస్టివల్ సందడిగా సాగుతోంది. ఈరోజు జరిగిన క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. బీచ్ వాలీబాల్ పోటీల్లో బారువ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. గోలగాండి జట్టు ద్వితీయ స్థానాన్ని, కొట్టూరు జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఈ పోటీల్లో మొత్తం 10 జట్లు పాల్గొన్నాయి. అలాగే, బీచ్ కబడ్డీ పోటీలు కూడా ఆసక్తికరంగా సాగాయి. బారువ-1 జట్టు మొదటి స్థానాన్ని, బారువ-3 జట్టు రెండో స్థానాన్ని, బారువ-1 జట్టు మూడో స్థానాన్ని గెలుచుకున్నాయి. ఈ పోటీల్లో మొత్తం 8 జట్లు తమ ప్రతిభను చాటాయి. విజేత జట్లకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ క్రీడా పోటీలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.



## చలివేంద్రం ప్రారంభం

**సరుబుజ్జిలి, ఏప్రిల్ 19(వార్త):** సరుబుజ్జిలిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జనసేన పార్టీ తరఫున మండల అధ్యక్షుడు పైడి మురళీమోహన్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్‌చార్జి పేడాడ రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించి చలివేంద్రం ఏర్పాటు చేసిన మండల జనసేన నాయకులకు అభినందనలు తెలిపారు. అన్ని పంచాయతీలలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మురళీమోహన్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు నాణ్యమైన మజ్జిగ, మినరల్ వాటర్ సరఫరా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కీర్తి సుశీల, తులగాపు ధనుంజయ్, పేడాడ రమణ, మిన్నారావు, బాలమురళి, తోట అప్పలరాజు, భార్గవ్, రాంబాబు, ప్రసాద్, కళ్యాణ్, సురేష్, నరేష్, నారాయణ, శివ, యశ్వంత్, మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**పలాస, ఏప్రిల్ 19(వార్త):** పరిసరాలు పరిశుభ్రం ఉంచుకోవాలని రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి టి సునీల్ అన్నారు. పలాస మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు మన దగ్గర ఉండే అనవసరమైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను స్వీకరించి శాస్త్రీయ పద్ధతిలోప్రభుత్వం కల్పించే మిషన్ లో వేసి ఆ వ్యర్థాలను తొలగించాలని కోరారు. గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ రెడ్యూస్,రేస్,రిసైకిల్ విధానంలో ప్లాస్టిక్ మాదిరిగా ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా ఉపయోగించాలని కోరారు. ప్రతి ఒక్కరూ మీ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సద్గుణ రావు, సూపర్వైజర్ రిషికేశ్వరరావు, యూడీసీ సుదర్శన్, సిహెచ్ఓ అధిమ్మ, సూపర్వైజర్ ఈశ్వరమ్మ, స్టాఫ్ నర్స్ విమలాదేవి, హేమలత, రాజేశ్వరి, చిన్నారావ్ తదితరులు పాల్గొన్నారు.

## సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ దాడులు



**మందస, ఏప్రిల్ 19(వార్త):** మందస మండలంలోని గిరిజన గ్రామాలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సోంపేట సిబ్బంది దాడులు నిర్వహించారు. చొక్కంబో, సవరరాజపురం గ్రామాల్లో నిర్వహించిన తనిఖీల్లో సుమారు 1000 లీటర్ల పులిసిన బెల్లపు ఊటలను ధ్వంసం చేశారు. 40లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ కె.బేబీ తెలిపారు.

## అలరించిన నృత్యాలు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19(వార్త):** తులసిగాం వైదేహి కొత్తమ్మ తల్లి అమ్మవారి దేవాలయం పునః నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వేచ్ఛా నృత్య తరంగిణి కూచిపూడి భరతనాట్యం జానపద నాట్య శిక్షణాలయం నాట్య కళాకారులు చే కూచిపూడి జానపద నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. నాట్య ప్రదర్శన లో పాల్గొన్న కళాకారులు నాట్య గురువు మంగి దివ్య. కె. కుమార్. డి. శిరీషా పట్నాయక్. బి. భవాని. టి. ఉషారాణి. పి.వర్షిత. జి.భార్గవి. ఏ. కృతిజ్ఞ. సిహెచ్. భూమిక. పి.శరణ్య. డి.జొసిక. బి.అనుశ్రీ. టి. కావ్యశ్రీ. పి. చార్వి. జి. శ్రావ్య. ఎస్. లాస్య. సాయిదిప . ఎం.వర్షిని. డి.యశోద. కె.శ్రావణి. అస్మిత పూరి. బి. యమునా. బి నీరజ అకాడమీ అధ్యక్షులు కె. గోవిందరావు కోశాధికారి మంగి దానమ్మ. లను కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. కళాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## జన సైనికుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**ఆమదాలవలస, ఏప్రిల్ 19(వార్త):** జన సైనికుల ఆధ్వర్యంలో ఆమదాలవలసలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను నియోజకవర్గ కన్వీనర్ పేడాడ రామ్మోహనరావు శనివారం ప్రారంభించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పాదచారుల దాహార్తిని తీర్చేందుకు జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు రామ్మోహనరావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కీర్తి సుశీల, తులగాపు ధనుంజయ్, పేడాడ రమణ, మిన్నారావు, బాలమురళి, తోట అప్పలరావు తదితరులు పాల్గొన్నారు.





## పోషణ పక్వడా వేడుకలు

**మందస, ఏప్రిల్ 19(వార్త):** మందసలోని ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పోషణ పక్వడా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణిలకు, సీమంతం, పిల్లలకు అన్నప్రసన కార్యక్రమాలు చేశారు. పౌష్టికాహారం వలన కలుగు లాభాలు, పిల్లల ఎదుగుదలపై సీడీపీఓ కె.వసుంధరాదేవి వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ లు బి. మంగమ్మ, సీహెచ్ రామలక్ష్మి, పి.జయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈదుపురంలో ముఖ్యమంత్రి హామీ అమలు



**ఇచ్చాపురం, ఏప్రిల్ 19(వార్త):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ లో ఈదుపురం లో పర్యటించిన సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేశారు. 9 మందికి రైస్ కార్డులు, 11 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే అశోక్ చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీవారి పాల్గొన్నారు.

## వైభవంగా బెల్లుపడా యజ్ఞం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 19(వార్త):** బెల్లుపడా లో నిర్వహిస్తున్న శ్రీ రామ తారక మహా మంత్ర సహిత పంచ కుండాత్మక యజ్ఞం వైభవంగా ప్రారంభం అయ్యింది. విశ్వస్కెనాపూజ, పుణ్య వచనం, రక్షా భందనం, అంకురార్పణ, మండపరాధన, నిర్వహించి అగ్ని ప్రతిష్ట చేశారు. భజన గోస్టి బృందాలు హరే రామ హరే కృష్ణనామ సంకీర్తన నిర్వహించారు. రధాలు ముస్తాబు అయ్యావి. రాధ కృష్ణ మందిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## 31వ డివిజన్‌లో స్వచ్ఛాంధ్ర

**శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 19 (వార్త):** నగరంలోని 31వ డివిజన్‌లో టీడీపీ ఇన్‌చార్జ్ విభూతి సూరిబాబు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఉన్న పార్కును శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జి.సుభాష్, పి.గద్దెన్న, శ్రీనివాస్, అబు కురేషి, బైరి రాజారావు, ఎ.హరికృష్ణ, బి.పుణ్యవతి, పార్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభూతి సూరిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శుభ్రతను పాటించాలన్నారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. అనంతరం స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు.



# సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలి

**- పలాసలో ప్రజా దర్బార్ నిర్వహించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**



**పలాస, ఏప్రిల్ 19(వార్త) :** సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం హయంలో కృషి చేస్తామని పౌర విమానాల శాఖ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పలు సమస్యలతో ప్రజలు నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరగని అభివృద్ధి చేస్తున్నామని, ఇందుకుగాను ప్రజల సహకారం అవసరమని అన్నారు. మీ సమస్యలు పరిష్కారం చేసేందుకు తన వంతు ప్రయత్నం ఎల్లవేళలా ఉంటుందని, పరిష్కారం చేసేందుకు తన పాత్ర ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, పిసిఎంఎ అధ్యక్షులు మల్ల శ్రీనివాసరావు, కార్యదర్శి టంకాల రవి శంకర్ గుప్తా, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, జి సూర్యనారాయణ, లోడగల కామేశ్వరరావు, పెద్ద సంఖ్యలో టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

# భూములకు బహిరంగ మార్కెట్ ధర చెల్లించండి



**ఆమదాలవలస, ఏప్రిల్ 19(వార్త):** నాగావళి నదిపైన బలసలరేవు వద్ద బ్రిడ్జి నిర్మాణం వల్ల అప్రోచ్ రోడ్డు వేసేందుకు తమ భూములను రెవిన్యూ అధికారులు ఎక్విజేషన్ చేశారని, ఆ భూములకు, బహిరంగ మార్కెట్లో ఉన్నటువంటి ధరను చెల్లించాలని, అలా కాని పక్షంలో భూములు కోల్పోయిన రైతులకు భూమికి సరిపడా భూమిని మరోచోట ఇవ్వాలని రైతులు అధికారులు కోరారు. ఇసకలపేట గ్రామంలో శనివారం తహసిల్దార్ ఎస్.రాంబాబు, భూ సేకరణ విభాగం స్పెషల్ తాహసిల్దార్ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నాగావళి నదిపై వంతెన నిర్మాణానికి సంకల్పించిందిని అందులో భాగంగా అప్రోచ్ రోడ్ నిర్మాణానికి భూముల సేకరణ చేస్తున్నామన్నారు. 64 మంది రైతులు యొక్క భూములను గుర్తించమన్నారు. రైతుల భూములకు వాటిలో ఉన్న చెట్లుకు పరిహారం అందిస్తామని చెప్పారు. భూములు గుర్తించిన రైతులందరికీ నోటీసులు అందించి వారి సమక్షంలోని భూములు వివరాలు పరిహారం వివరాలను తెలియచెప్పేందుకు రైతులతో అవగాహన కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని చెప్పారు. అవసరం అనుకుంటే రైతులతో మరో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. కొంత మంది రైతులు అభ్యంతరాలను అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. భూములకు పబ్లిక్ మార్కెట్ లో ఉన్న ధర చెల్లించాలని రైతులు వినతిపత్రం సమర్పించారు.

# 11 కేజీల గంజాయితో ఇద్దరి అరెస్టు

**పలాస, ఏప్రిల్ 19(వార్త):** 11 కేజీలు గంజాయితో ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నామని ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ డిఎస్పి ఎం వెంకట అప్పారావు వెల్లడించారు. కాశిబుగ్గ సిఐ కార్యాలయంలో ముద్దాయిలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ%అ%ఉదయగిరి గ్రామానికి చెందిన ఏ-1 తపన్ బెబర్త, ఎ-2 మననిత సింగ్ ఇద్దరు ప్రక్కప్రక్క గ్రామాలవారని, ఇద్దరూ క్రికెట్ ఆడుతూ స్నేహితులైనారని, వీరికి చెడు వ్యాసనాలవలన డబ్బులు అవసరం అయి అప్పడప్పుడు గంజాయిని హైదరాబాదు చెన్నై పార్టీలకు అందిస్తుంటారు. ఇలా ఉండాగా వీరు క్రికెట్ గ్రౌండ్ వద్ద ఉండాగా గుర్తు తెలియని వ్యక్తి హైదరాబాదుకు గంజాయి తీసుకు వెళ్తే 10,000/- రూపాయిలు ఇస్తామని చెప్పి ఎ -1 తపన్ బెబర్త, ఎ-2 మననిత సింగ్ లను అతనితో పాటు పర్లాఖీమిడి తీసుకురాగా, అక్కడికి ఇంకో వ్యక్తి వచ్చి మెరూన్ కలర్ బ్యాగ్ తో 10 కేజీల గంజాయి ఇచ్చి దానితో పాటు ఒక రెడ్ కలర్ టోపీ ని ఇచ్చి సికింద్రా బాద్ రైల్వే స్టేషన్ కు కోణార్క్ ఎక్స్ప్రెస్ లో వెళ్ళిన తర్వాత, టికెట్ కౌంటర్ వద్ద వారు ఇచ్చిన టోపీ ని పెట్టుకొని బ్యాగ్ తో నిలబడితే అక్కడికి ఒక వ్యక్తి వచ్చి గంజాయి బ్యాగ్ ను తీసుకొని డబ్బులు ఇస్తాడని చెప్పగా ఎ-2 యొక్క మోటార్ సైకిల్ పై ఎ-1, ఎ-2 లు పలాస రైల్వే స్టేషన్ వద్దకు గంజాయిబ్యాగ్ ను తీసుకొని వస్తుండగా పోలీస్ లకు పట్టుబడ్డారు. వీరు గతం లో 2023 వ సం, లో కూడా గంజాయిని తీసుకెళ్లేవారని, హైదరాబాద్ తీసుకువెళ్లాలని వారి గ్రామము నుండి మోటార్ సైకిల్ పై పలాస వస్తుండగా పోలీస్ వారు



పెట్రోలింగ్ తిరుగుతుండగా చూసి బయపడి పలాస ఆర్టీసీ బస్ స్టాండ్ లో 3 కేజీల గంజాయి బ్యాగ్ను పడేసి పరారు అయిపోయారు. ఇద్దరు నిందితులను అదుపులో తీసుకొని కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలోసీఐ పి సూర్యనారాయణ, కాశీబుగ్గ ఎస్సై నర్సింగ రావు పోలీస్ కానిస్టేబుల్ తదితరులు ఉన్నారు.

# సమస్యల్లేని పలాసను చూడాలి

**- టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరి**

**పలాస, ఏప్రిల్ 19 (వార్త) :** సమస్యలేని పలాసను చూడాలని నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త వెంకన్న చౌదరి అన్నారు. పలాస టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన కూటమి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సమస్యలు పేరుకు పోయావని, సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పరిసార ప్రాంతాల్లో ఉన్న సమస్యల గుర్తించి పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు . కూటమి కార్యకర్తల అంతా కలిసికట్టుగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమినాయకులు రామన్ స్వామి, కొత్తకోట జనార్ధన, టిడిపి నాయకులు వజ్జ బాబురావు, మల్ల శ్రీనివాసరావు, గాలి కృష్ణారావు, లోడగల కామేశ్వరరావు, సప్ప నవీన్, డి శంకర్రావు, టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## 21నుంచి స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్లు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 19(వార్త):** ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు సోమవారం నుంచి జిల్లాలో అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్లు జరపబడునని జిల్లా రిజిస్ట్రార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఎ.నాగ లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్లాట్‌లు ప్రతీరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు బుక్ చేసుకునే వీలు కలదు. జిల్లాలో ప్రజలందరూ రిజిస్ట్రేషన్ల కోసం ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ విషయంలో ప్రజలకు ఎటువంటి సందేహం ఉంటే తమ పరిధిలో ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చన్నారు. ఎనీవేర్ పద్ధతిలో రిజిస్ట్రేషన్లకు ఒక రోజు ముందుగా స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు.



**పలాస, ఏప్రిల్ 19(వార్త) :** బడుగు, బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులు సర్దార్ గౌతు లచ్చన్న అని పలాస నియోజవర్గం తెలుగుదేశం సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి కొనియాడారు. సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా పలాసలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాక భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని పేర్కొన్నారు. లచ్చన్న వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘననివాళి అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.బలహీన వర్గాలు, రైతులు, కార్మికుల ప్రగతి, సంక్షేమం కోసం లచ్చన్న చేసిన ఉద్యమాలు చిరస్మరణీయం. ఆయన ఉత్తరాంధ్రుడు కావడం ఆ ప్రాంతం చేసుకున్న అదృష్టం"గా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషిచేసిన ఆయనను నేటితరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వాజ్జ బాబురావు, సప్ప నవీన్, మల్ల శ్రీనివాసరావు, పంకాల రవి శంకర్ గుప్తా, అంబటి కృష్ణమూర్తి, సవర రాంబాబు, దొక్కారి శంకర్ టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

# సర్దార్ లచ్చన్న సేవలు చిరస్మరణీయం

**నిమ్మాడ, ఏప్రిల్ 19(వార్త):** బడుగు, బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులు సర్దార్ గౌతు లచ్చన్న అని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాక భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని పేర్కొన్నారు. లచ్చన్న వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘననివాళి అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.బలహీన వర్గాలు, రైతులు, కార్మికుల ప్రగతి, సంక్షేమం కోసం లచ్చన్న చేసిన ఉద్యమాలు చిరస్మరణీయం. ఆయన ఉత్తరాంధ్రుడు కావడం ఆ ప్రాంతం చేసుకున్న అదృష్టం"గా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషిచేసిన ఆయనను నేటితరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.







**మందస, ఏప్రిల్ 19(వార్త):** మందస మండలంలోని బాలిగాం-హరిపురం జంక్షన్, మందసటౌన్ లలో సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి ఘనంగా జరిగింది. లచ్చన్న విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు, ఎన్నో త్యాగాలకు వెన్ను చూపని విప్లవ యోధులు ఎన్నెన్నో పోరాటాలకు ఎద శౌర్యమే ఆయుధంగా ముందుకు సాగారన్నారు. దేశ సౌభాగ్యం కోసం ఊపిరి ఆగిపోయినా ఉపేక్షించని ఉద్యమకారులు శ్వాస ఆగిపోయినా స్వాభిమానం వీడని స్వాతంత్ర్య సమర వీరులు రైతు బాంధవులు రైతుల కోసం ఇచ్ఛాపురం నుంచి మద్రాస్ వరకు పాదయాత్ర చేసిన ఏకైక నాయకులు లచ్చన్న అని కొనియాడారు. విజయం కోసం పయనం లో వినూత్న ఒరవడికై విశృంఖల విజృంభణ చేసిన వజ్ర సదృశ స్వభావులు. ప్రాణార్పణ లో స్వార్థ ప్రయోజనాలను స్వాగతించని స్వాతి ముత్యాలు. ధీన జనోద్ధరణే లక్ష్యం, ధ్యేయంగా తమ దీక్షా దక్షతలకు మోక్షం కల్పించే ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజా సేవలో నిజాయితీ నావలో అజరామరం అయిన కీర్తిని ఆర్జించి, ఆంగ్లేయుల ఆగడాలపై అకుంఠిత ధైర్య సాహసాలు తో పోరు ప్రదర్శించిన ధీశాలి వర్గీయులు స్వర్గీయ గౌతు లచ్చన్న అన్నారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి తాతారావు, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, తమిరి భాస్కరరావు, బమ్మిడి కర్రయ్య, ముడిమంచి నవీన్ కుమార్, దుంకురు తిరుపతి, దేవరశెట్టి మార్కండేయులు, ప్రకాష్ పాణిగ్రాహి, గువ్వాడ లక్ష్మీనారాయణ, బైరిశెట్టి గున్నయ్య, భావన ఢిల్లీశ్వరరావు, కుప్పిలి వెంకటరావు, మామిడి తాతారావు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని లచ్చన్న, రామన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అదే విధంగా మందస మండలం అంబుగాంలో గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నివాళులు అర్పించారు.

**పలాస, ఏప్రిల్ 19(వార్త):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని శ్రీశయన రాష్ట్ర సభ్యులు బూర్ల కృష్ణంరాజు అన్నారు. శనివారం కిష్టిపురం గ్రామంలో సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి నిలువెత్తు నిదర్శమని సర్దార్ అని కొనియాడారు. ఉత్తరాంధ్ర నుంచి ఎగసిపడ్డ రాజకీయ కెరటం ఆయన... జీవితాంతం బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేదల ఆశాజ్యోతి ఆయన దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి ఆయనే. ఆ రాజకీయ మహా శిఖరం సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర్య సమరయోధుడిగా, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు నడిపిన ఉద్యమకారుడిగా, రాజకీయ నాయకుడిగా లచ్చన్న సాగించిన ప్రయాణం ఆయన్ను మహనీయునిగా నిలబెట్టింది. 75వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇలాంటి మహనీయులను తలుచుకుని ఆ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌతు లచ్చన్న అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.





## 108లో సుఖ ప్రసవం

**మందస, ఏప్రిల్ 19(వార్త):** మందస మండలంలోని బంసుగాం గ్రామానికి చెందిన సవర జయమ్మ అనే మహిళకు పురిటినొప్పులు రావడంతో పలాస సీహెచ్ సీలో చేర్పించారు. సీ హెచ్ సీ నుంచి రిమ్స్ కు రిఫర్ చేసి, 108 కు సమాచారం అందించారు. సిబ్బందికి సమాచారం అందిన తక్షణమే జయమ్మను 108 వాహనంలో తీసుకు వెళ్తుండగా, మార్గంమధ్యలో నిమ్మాడ సమీపంలో నొప్పులు ఎక్కువ కావడంతో ఈఆర్సీపీ డాక్టర్ కుమారరాజా సలహాలతో ప్రసవం చేయగా ఆడ బిడ్డకు జన్మించింది. 108 సిబ్బంది ఈఎంటీ పాశాల సత్యం పైలట్ వెంకటరావు బిడ్డకు ప్రథమ చికిత్స అందించి తల్లిని బిడ్డని క్షేమంగా రిమ్స్ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. 108 సిబ్బందికి ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## మందస పీహెచ్‌పీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



**మందస, ఏప్రిల్ 19(వార్త):** మందస పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వి.అనిత తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం ఆసుపత్రిలో వేక్సినేషన్ గది, ఓపీ గదులను కూడా పరిశీలించారు. వైద్యులు, సిబ్బందితో జరిగిన సమావేశంలో సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మందస పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మద్దిల సంపత్ రావు, ఈఓ కృష్ణారావు, పీహెచ్ఎన్ పెంటమ్మ, యూడీసీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పీలతో చర్చలు సఫలం



**పలాస, ఏప్రిల్ 19 (వార్త) :** మెప్మా ఆర్ పిలతో చర్చలు సఫలమయ్యాయని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపిన రామారావు అన్నారు. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘానికి సంబంధించి, మెప్మా విభాగానికి చెందిన రిసోర్స్ పర్సన్స్ ( ఆర్ పి ) గత 10 వ తేదీ నుండి, జీతాల పెంపు, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్ల సాధన కొరకై రాష్ట్రవ్యాప్త ఆందోళనలలో భాగంగా వారి యొక్క విధులను బహిష్కరించియున్న నేపథ్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ ఆర్ పి లను చర్చలకు ఆహ్వానించి, పురపాలక శాఖ, మెప్మాకు సంబంధించిన ఉన్నతాధికారులతో సామరస్య పూర్వకంగా మాట్లాడుకొని, తమ సమస్యలను స్థానిక గౌరవ శాసనసభ్యులు గౌతు శిరీష ద్వారా నివేదించుకోవాలని అంతవరకు తమ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వంతో ఘర్షణాత్మక వైఖరి సరికాదని, డ్వాక్రా సంఘాలకు తద్వారా సమాజానికి మీరు అందిస్తున్న సేవల పట్ల ప్రభుత్వానికి సదభిప్రాయమే ఉందని, అందువల్ల మీ విధులను మీరు నిర్వహిస్తూనే శాంతి యుతంగా మీకేమైనా సమస్యలుంటే పరిష్కరించుకోవాలని కమిషనర్ కోరారు. ఆర్.పి. లంతా ఏకగ్రీవంగా తమ అంగీకారాన్ని తెలిపి నెట్ నుంచి తమ విధులలో చేరారు. ఈ చర్చల్లో సీ.యం.యం. మోహన్‌రావు, విజయ్ పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో
# ఉద్దానం విద్యార్థి జయకేతనం

**మందస, ఏప్రిల్ 19(వార్త):** ఉద్దానం విద్యార్థి నూకల రోహిత్ జేఈఈ మెయిన్స్ లో ప్రతిభ చూపాడు. మందస మండలం దున్నవూరు పంచా యతీ మొగిలిపాడు గ్రామానికి చెందిన నూకల హేమసుందర్ కుమారుడు రోహిత్ జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఓబీసీ కేటగిరిలో 965 ర్యాంకు సాధించాడు. కాశీబుగ్గలో హేమసుందర్ ఉంటూ ఫోటోగ్రాఫర్ గా రెయిన్ బో డిజిటల్స్ ఫోటో స్టూడియో నిర్వహిస్తున్నారు. తల్లి విజయలక్ష్మి గృహిణి. కష్టపడితే ఫలితం దక్కుతుందని, విద్యా ఫలాలు, గ్రామీణ ప్రాంతాలలో ఉండే పిల్లల్లో సరైన తర్ఫీదు శిక్షణ ఇచ్చినట్లయితే.. మరిన్ని ఫలితాలు సాధించవచ్చని ఈ సందర్భంగా ఏపీఎన్జీవోస్ అధ్యక్షుడు బోనెల గోపాల్ అన్నారు. రోహిత్ ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546